# ఇస్తాంబుల్ లో జరిగిన తీవ్రవాద బాంబు దాడులను ఖండించిన భారత్

డిసెంబర్ 11, 2016

10 డిసెంబర్ 2016 న ఇస్తాంబుల్ లో జరిగిన తీవ్రవాద దాడులను భారత్ తీవ్రమైన పదజాలంతో ఖండిస్తున్నది మరియు టర్కి ప్రజలతో సంఘీభావంగా నిలబడివున్నది. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు మేము మా సంతాపాన్ని తెలియచేస్తున్నాము మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.

ఏ రూపములోనైనా మరియు ఏ అవతారములోనైనా తీవ్రవాదము అంగీకారం కాదు. ఇస్తాంబుల్ లో జరిగిన ఈ దుశ్చర్య ఈ తీవ్రవాద బెడదను ఎదుర్కోవటానికి తక్షణం అంతర్జాతీయ సమూహం సంయుక్తంగా నడుం కట్టాల్సిన అవసరాన్ని మరొకసారి తెలుపుతుంది.

న్యూ ఢిల్లీ

డిసెంబర్ 11, 2016